జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

13 ఏప్రిల్ 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 132

# అమ్మాయిల ఆధిపత్యం

**ఇంటర్ ఫలితాల్లో మరోసారి అమ్మాయిలదే పైచేయి**
**మార్కుల వేటలో మగువల జోరు..**
**అబ్బాయిలకు అందని దరిదాపుల్లో బాలికల విజయఢంకా**
**ఇంటర్ బోర్డు వెల్లడించిన గణాంకాల్లో అమ్మాయిల హవా**
**మేడ్చల్ మెరిసె.. సిరిసిల్ల మురిసె: టాప్ గేర్‌లో మేడ్చల్ జిల్లా**
**ఫలితాల రేసులో దూసుకుపోయిన మేడ్చల్ రంగారెడ్డి**
**టాపర్ల అడ్డాగా మేడ్చల్.. వెనుకబడిన సిరిసిల్ల, ఆదిలాబాద్.**
**ఓటమి విజయానికి తొలిమెట్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు కేశవరావు ధైర్యం**
**ధైర్యం వీడొద్దు.. మే 13న మరో యుద్ధం (సప్లిమెంటరీ) సిద్ధం**
**మార్కులు ముఖ్యం కాదు.. లోకజ్ఞానమే మిన్న విద్యార్థులకు మార్గనిర్దేశం.**
**రిజల్ట్స్ ఏ వాట్సాప్ మీ మార్కుల జాబితా ఇప్పుడు మీ చేతిలో! హాయ్ అని చెబితే చాలు..**
**డిజిటల్ విప్లవం: ఫలితాల తనిఖీ కోసం ఇంటర్ బోర్డు సరికొత్త ప్రయోగం**



**హైదరాబాద్ ఏప్రిల్ 12:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి 2026 సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్షా ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, బోర్డు సెక్రటరీ యోగితా రాణాతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.

**విజేతలకు అభినందనలు.. విఫలమైనా వెనకడుగు వేయొద్దు**

ఫలితాల విడుదల సందర్భంగా కే.కేశవరావు విద్యార్థులకు కీలక సందేశాన్ని ఇచ్చారు. పరీక్షల్లో విజయం సాధించిన వారందరికీ అభినందనలు తెలుపుతూనే, ఆశించిన ఫలితాలు రాని వారు నిరాశ చెందవద్దని కోరారు. పుస్తకాల్లోని చదువుతో పాటు లోకజ్ఞానాన్ని పెంపొందించుకోవడమే నిజమైన విద్య అని, ఫెయిల్ అయిన వారు దిగులు పడకుండా వెంటనే సప్లిమెంటరీ పరీక్షలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

**పెరిగిన ఉత్తీర్ణత: అగ్రస్థానంలో మేడ్చల్ జిల్లా**

గత ఏడాదితో పోలిస్తే ఈసారి రెండు సంవత్సరాల్లోనూ ఉత్తీర్ణత శాతం మెరుగుపడటం విశేషం. మొదటి సంవత్సరంలో మేడ్చల్ జిల్లా 77.31 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, రంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. రెండో సంవత్సరంలో కూడా మేడ్చల్ జిల్లా 82.73 శాతంతో రాష్ట్రంలోనే టాప్‌లో నిలిచింది. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల వంటి జిల్లాలు చివరి స్థానాల్లో నిలిచాయి.

**అమ్మాయిల అద్భుత ప్రదర్శన.. గణాంకాలు ఇవే**

ఈ ఏడాది మొత్తం 9.70 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఫస్టియర్‌లో 3,23,807 మంది,



*నారీ శక్తికి...*

# పట్టాభిషేకం

**దశాబ్దాల కల నెరవేరే వేళ!**
**చట్టసభల్లో 'ఆమె' రాజ్యం 2029 నుంచి సరికొత్త శకం**
**రాజకీయ యవనికపై మహిళా విప్లవం**
**33 శాతం కోటాతో నవభారతం**
**అలంకారం కాదు, అధికారం**
**మహిళా రిజర్వేషన్లపై మోదీ సర్కార్ ముందడుగు**

**ఢిల్లీ ఏప్రిల్ 12:** భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్లను 2029 లోక్‌సభ మరియు అసెంబ్లీ ఎన్నికల నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు లేఖ రాస్తూ, చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడం ద్వారా ప్రజాస్వామ్యానికి కొత్త బలం లభిస్తుందని ఆకాంక్షించారు.

**జనగణనతో లంకె లేకుండానే కోటా అమలు**

వాస్తవానికి 'నారీ శక్తి వందన్ అధినియం-2023' ప్రకారం దేశంలో కొత్తగా జనగణన జరిగిన తర్వాతే రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉంది. అంటే ఇది 2034 నాటికి సాధ్యమయ్యేది. కానీ, తాజా సవరణ ద్వారా 2011 జనగణన ప్రాతిపదికనే, వచ్చే 2029 ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా ప్రభుత్వం చట్టంలో మార్పులు చేయనుంది. దీనికోసం ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహించనున్నారు.

**లోక్‌సభలో పెరగనున్న సీట్లు: 543 నుండి 816కు**

మహిళా రిజర్వేషన్ల అమలులో ఒక కీలక సవాలు ఏమిటంటే, ప్రస్తుతం ఉన్న పురుష సభ్యుల సీట్లు తగ్గకుండా చూడటం. దీనికోసం లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి ఏకంగా 816కు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించనుంది. ఇదే గనుక జరిగితే, పెరిగిన

## మహిళా బిల్లుపై రాజకీయ యుద్ధం

**ప్రధానికి మల్లికార్జున ఖర్గే ఘాటు లేఖ!**
**ఎన్నికల కోసమే ఈ తొందరపాటా?**
**అఖిలపక్ష భేటీ లేకుండా చర్చ అసాధ్యం!**


2



## ప్రకృతి ఒడిలో పవిత్ర శివలింగం

**అమర్‌నాథ్ యాత్రకు ముహూర్తం ఖరారు**
**ఆధ్యాత్మిక శిఖరానికి అడుగులు**
**జూన్ 29న ప్రథమ పూజతో శ్రీకారం**

2



## ఏసీబీ పంజా



**అక్రమాస్తుల కేసు దేవాదాయ శాఖ ఏసీపై సస్పెన్షన్ వేటు**
**రూ. 1.37 కోట్ల అక్రమాస్తులు గుర్తించిన ఏసీబీ**
**కోర్టు ఆదేశంతో రిమాండ్‌కు అధికారిణి.. విజయవాడ జైలుకు తరలింపు**
**48 గంటల కస్టడీ నిబంధనతో దేవాదాయ శాఖ కఠిన నిర్ణయం**

2



# సాదాబైనామా రైతులకు లైన్ క్లియర్!

**నిబంధనల మార్పు – రైతులకు ఊరట**
**అఫిడవిట్ నిబంధన సడలింపు**
**విక్రయదారుడు రాకున్నా పట్టా పక్కా**
**రెవెన్యూ శాఖ కీలక నిర్ణయం**
**కొర్రీలు తొలగాయి.. కొనుగోలుదారుల ఆశలు చిగురించాయి!**
**తహసీల్దార్ నుంచి ఆర్డీవోకు**
**సాదాబైనామాల బాధ్యతల్లో మార్పులు**
**భూ భారతి పోర్టల్‌లో కొత్త నమోదు**
**పారదర్శకత దిశగా అడుగులు**
**క్షేత్రస్థాయి విచారణే కీలకం**
**సరిహద్దు రైతుల సాక్ష్యాలతోనే పట్టా హక్కులు**

**హైదరాబాద్ ఏప్రిల్12:** తెలంగాణలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాల (తెల్లకాగితంపై భూ క్రయవిక్రయాలు) సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది. గతంలో భూ క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలన్న కఠిన నిబంధన కారణంగా నిలిచిపోయిన ఈ ప్రక్రియ, తాజాగా ప్రభుత్వం ఆ నిబంధనను సవరించడంతో మళ్లీ ఊపందుకుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు తమ భూములకు పట్టా హక్కుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ నిర్ణయం పెద్ద ఊరటనిస్తోంది.

లిరెవెన్యూ విచారణాధికారిగా ఆర్డీవో:

గతంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ బాధ్యత తహసీల్దార్ల వద్ద ఉండేది. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న 'భూ భారతి' చట్టం ప్రకారం ఈ బాధ్యతలను ప్రభుత్వం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ల కు అప్పగించింది. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక సమర్పిస్తే, వాటిని పరిశీలించి ఆర్డీవోలు భూ భారతి పోర్టల్‌లో

## నల్లమల గుండెల్లో..

# 'ఆకాశ మార్గం'

*పులుల అడవిలో ఎలివేటెడ్ మ్యాజిక్*

**శ్రీశైలం భక్తులకు రూ. 18,500 కోట్లతో భారీ కానుక**
**వన్యప్రాణులకు రక్షణ భక్తులకు సురక్షిత ప్రయాణం**
**దేశంలోనే అతిపెద్ద ఎలివేటెడ్ కారిడార్!**
**"రెండు రాష్ట్రాల ఉమ్మడి లక్ష్యం**
**నవ్యాంధ్ర – తెలంగాణను కలిపే మెగా హైవే**



**శ్రీశైలం ఏప్రిల్ 12:** శ్రీశైల మల్లికార్జునుని దర్శించుకోవాలనుకునే భక్తులకు ఇకపై ఘాట్ రోడ్డు కష్టాలు తీరనున్నాయి. అడవిని దాటుకుని వెళ్లే అవసరం లేకుండా, అడవిపై నుంచే ప్రయాణించేలా ప్రభుత్వం ఒక భారీ 'ఎలివేటెడ్ కారిడార్'కు ప్రణాళికలు సిద్ధం చేసింది.

86 కిలోమీటర్ల అద్భుతం: అడవిపై వంతెనల బాట

ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే మార్గంలో వాహనాల రద్దీ పెరగడంతో పాటు వన్యప్రాణుల రక్షణ కూడా సవాలుగా

మిగతా 3లో

# హస్తం పాలనలో 'ఆర్‌ఆర్' ట్యాక్స్

**'మొత్తం దోచుకో.. దాచుకో'**
**కాంగ్రెస్ సరికొత్త స్కీమ్‌పై కేటీఆర్ సెటైర్లు!**
**సైట్ విజిట్ సర్టిఫికెట్ సింగరేణి టెండర్లలో 'బావమరిది' చక్రం!**
**ఢిల్లీకి చేరుతున్న తెలంగాణ సంపద?**
**సింగరేణిలో అగ్గి మండిస్తాం**
**మెడికల్ బోర్డుపై కేటీఆర్ అల్టిమేటం**
**వారసత్వ ఉద్యోగాలపై విచారణా?**
**దమ్ముంటే సృజన్‌రెడ్డిపై 'సిట్' వేయండి**
**స్థానిక ఎమ్మెల్యేలను నిలదీయాలని బీఆర్‌ఎస్‌నేత కేటీఆర్ పిలుపు**

2



సింగరేణిలో కొత్తగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో ఒక వింత స్కీమ్ నడుస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి ఫోన్ చేసి టెండర్లు వేయకుండా బెదిరిస్తున్నారని, ఆయన మాట వినకపోతే సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. దమ్ముంటే సృజన్ రెడ్డిపై ఏసీబీ విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.

## ఆకాశ మార్గం

మారింది. దీనికి పరిష్కారంగా లి86.74 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్‌లిను నిర్మించనున్నారు.
తెలంగాణ వాటా: 45.35 కిలోమీటర్లు.ఏపీ వాటా: 41.39 కిలోమీటర్లు. ఇది పూర్తయితే వన్యప్రాణులకు ఎటువంటి ఆటంకం లేకుండా, వాహనాలు పైన వంతెనపై నుంచి దూసుకుపోతాయి.

**రాత్రి వేళ ఆంక్షలకు స్వస్తి?**

ప్రస్తుతం టైగర్ రిజర్వ్ ఏరియా కావడం వల్ల రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వాహనాల రాకపోకలపై నిషేధం ఉంది. ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే, భూమిపై జంతువుల సంచారానికి ఇబ్బంది ఉండదు కాబట్టి, భక్తులు 24 గంటల పాటు నిరంతరాయంగాలి ప్రయాణించే అవకాశం లభిస్తుంది.

**కృష్ణా నదిపై 'ఐకానిక్' వంతెన**

ఈ ప్రాజెక్టులో అత్యంత ఆకర్షణీయమైన భాగం కృష్ణా నదిపై నిర్మించబోయే కొత్త వంతెన. ప్రస్తుత డ్యామ్‌కు, పాత వంతెనకు మధ్యలో లి450 మీటర్ల పొడవుతోలి ఒక అద్భుతమైన ఐకానిక్ వంతెనను ప్లాన్ చేశారు. ఇది శ్రీశైలం పర్యాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.
రూ. 18,500 కోట్ల భారీ బడ్జెట్
ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 18,500 కోట్లు ఖర్చు చేయనుంది.ఏపీ పరిధిలో పనులకు లిరూ. 10,500 కోట్లు తెలంగాణ పరిధిలో పనులకు లిరూ. 8,000 కోట్లు మొత్తం నాలుగు వరుసల హైవేగా దీనిని తీర్చిదిద్దనున్నారు.

**అనుమతుల దశలో అడుగులు:** తెలంగాణ వైపు ప్రతిపాదనలు ఇప్పటికే అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ వద్దకు వెళ్లాయి. ఏపీలో అటవీశాఖ సూచనల మేరకు తుది అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి కేంద్ర రవాణా శాఖకు పంపనున్నారు. దోర్నాల (ఏపీ) నుండి బ్రాహ్మణపల్లి (తెలంగాణ) వరకు ఈ కారిడార్ ఒక గేమ్ చేంజర్ కానుంది.

## నారీ శక్తికి పట్టాభిషేకం...

స్థానాల్లో 273 సీట్లు కచ్చితంగా మహిళలకు రిజర్వ్ అవుతాయి. ఇదే విధానాన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేసి సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**పార్లమెంటులో రాజకీయ వేడి.. విపక్షాల అభ్యంతరం**

ఈ చారిత్రక మార్పుపై అధికార, ప్రతిపక్షాల మధ్య చర్చ మొదలైంది. బీజేపీ ఇప్పటికే తమ ఎంపీలకు 'త్రీ లైన్ విప్' జారీ చేస్తూ, ప్రత్యేక సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించింది. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రధానికి బదులిస్తూ లేఖ రాశారు. కీలకమైన సవరణల వివరాలను విపక్షాలకు ముందే తెలియజేయలేదని, అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండానే ప్రభుత్వం ముందడుగు వేయడం సరికాదని ఆయన విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే ఈ తొందరపాటు అని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

**కొత్త శకానికి నాంది** : ఈ సవరణ బిల్లులు ఆమోదం పొందితే, భారత పార్లమెంటరీ ప్రస్థానంలో ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుంది. దశాబ్దాలుగా చర్చలకే పరిమితమైన మహిళా ప్రాతినిధ్యం వాస్తవ రూపం దాల్చబోతోంది. రాజకీయ నేతలు, రాజ్యాంగ నిపుణులతో జరిపిన విస్తృత చర్చల తర్వాతే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ప్రధాని తన లేఖలో స్పష్టం చేశారు.

## ఏసీబీ పంజా

**అమరావతి ఏప్రిల్ 12:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీకి పట్టుబడిన దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె. శాంతిపై ప్రభుత్వం వేటు వేసింది. ఆమెను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచే ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు.
అసలేం జరిగింది?
శాంతి ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు ఈ నెల 6వ తేదీన కేసు నమోదు చేశారు. మరుసటి రోజు (7వ తేదీన) ఆమె నివాసంతో పాటు ఆమెకు సంబంధించిన మూడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ. 1.37 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు ఏసీబీ ప్రాథమికంగా నిర్ధారించింది. దీంతో ఆమెను అదే రోజు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.
లినిబంధనల ప్రకారం చర్యలు:
కోర్టు ఆమెకు ఈ నెల 21వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో, అధికారులు ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా 48 గంటలకు మించి పోలీసు కస్టడీలో లేదా రిమాండ్‌లో ఉంటే, వారిని తక్షణమే సస్పెండ్ చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనను అనుసరిస్తూ శాఖాపరమైన చర్యల్లో భాగంగా కమిషనర్ ఆమెను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ప్రస్తుతం ఈ కేసుపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. మరిన్ని ఆస్తుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## రైతులకు లైన్ క్లియర్

హక్కుదారుల వివరాలను నమోదు చేస్తున్నారు.

**నిబంధనల సడలింపుతో చిగురిస్తున్న ఆశలు:**

2014 కంటే ముందు జరిగిన భూ విక్రయాలకు సంబంధించి, ఇప్పుడు విక్రయదారులు అఫిడవిట్ ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో వేల సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. సుమారు 9 లక్షల దరఖాస్తుల్లో కేవలం 7 వేల అప్లికేషన్లు మాత్రమే ఇప్పటివరకు పరిష్కారమయ్యాయి. ఈ సమస్యను గుర్తించిన రెవెన్యూ శాఖ, నిబంధనలను సవరించడంతో పాత దరఖాస్తులన్నింటినీ మళ్లీ పరిశీలించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో తిరస్కరణకు గురైన 58,847 దరఖాస్తుల విషయంలో మళ్లీ కదలిక రానుంది.

**క్షేత్రస్థాయి విచారణే కీలకం:**

క్రమబద్ధీకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం అధికారులు విచారణను వేగవంతం చేశారు. భూమి సరిహద్దులో ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి, సాక్ష్యాలను సేకరిస్తున్నారు. కొనుగోలుదారులు తప్పనిసరిగా ఆర్డీవో ముందు హాజరై తమ వద్ద ఉన్న పత్రాలు, అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. ఎటువంటి అభ్యంతరాలు రాకపోతే నెల రోజుల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.

**హెచ్‌ఎండీఏ పరిధిలోని మండలాల్లోనూ పరిష్కారం:**

గతంలో హెచ్‌ఎండీఏ పరిధిలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండేది కాదు. కానీ తాజా జీవో ప్రకారం సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం వంటి కీలక మండలాల్లోనూ దరఖాస్తులను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనివల్ల పారిశ్రామిక, నివాస ప్రాంతాల్లో భూములు కొన్న సామాన్యులకు పెద్ద ఊరట కలగనుంది.

**అధికారుల తీరుపై బాధితుల సందేహాలు:**

ప్రభుత్వం నిబంధనలు సడలించినప్పటికీ, క్షేత్రస్థాయి అధికారులు మళ్లీ కొత్త కొర్రీలు పెట్టి కాలయాపన చేస్తారేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. 2020లో మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసిన వారు, రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు ఇచ్చిన వారు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నారు.సాదాబైనామాల సమస్య పరిష్కారమై తమ భూములకు పట్టాలు ఎప్పుడు వస్తాయా అని రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఆసక్తిగా గమనిస్తోంది.

## అమ్మాయిల ఆధిపత్యం

సెకండియర్‌లో 3,58,490 మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది ఫస్టియర్ పాస్ శాతం 66.91 ఉండగా, ఈసారి 66.94 శాతానికి పెరిగింది. సెకండియర్‌లో గతేడాది 72.43 శాతం ఉండగా, ఈ ఏడాది ఏకంగా 75.61 శాతానికి పెరగడం విశేషం. మొదటి ఏడాదిలో 74.40 శాతం బాలికలు, 57.69 శాతం బాలురు పాస్ కాగా.. రెండో ఏడాదిలో 78.65 శాతం బాలికలు, 62.50 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు.
వాట్సాప్‌లోనూ ఫలితాల తనిఖీ
ఈసారి విద్యార్థుల సౌకర్యార్థం ఇంటర్ ఫలితాలను వాట్సాప్ ద్వారా కూడా చూసుకునే అవకాశాన్ని కల్పించారు. ఇందుకోసం 80969 58096 అనే నంబర్‌ను సేవ్ చేసుకుని, దానికి 'సఱ' అని మెసేజ్ పంపి, ఆపై 'దీ×జు జుఇఖఎ =వంబశ్రీ' అని టైప్ చేస్తే ఫలితాలు క్షణాల్లో మీ ఫోన్ స్క్రీన్ పై కనిపిస్తాయి.
మే 13 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు
ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మే 13వ తేదీ నుండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రీ–కౌంటింగ్, రీ–వెరిఫికేషన్ లేదా సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 20 వరకు ఫీజు చెల్లించవచ్చు. సప్లిమెంటరీ అభ్యర్థులకు మే 22 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు బోర్డు సెక్రటరీ యోగితా రాణా స్పష్టం చేశారు.

## ఎన్నికల వేళ నారీ అస్త్రం

ఢిల్లీ ఏప్రిల్ 12: మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఇప్పుడు రాజకీయ దుమారానికి దారితీశాయి. బెంగాల్, తమిళనాడు ఎన్నికల వేళ ఈ సమావేశాలు నిర్వహించడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు.

**30 నెలల జాప్యం.. ఇప్పుడు అత్యుత్సాహం ఎందుకు?**

ప్రధాని మోదీకి రాసిన బదులు లేఖలో ఖర్గే పలు కీలక ప్రశ్నలు సంధించారు:
2023 సెప్టెంబర్‌లోనే ఈ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందినా, 30 నెలల పాటు ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక అంశాలపై ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ప్రతిపక్షాల సహకారాన్ని కోరడం అన్యాయమని పేర్కొన్నారు.రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపామని ప్రధాని చెప్పడం అవాస్తవమని ఖర్గే మండిపడ్డారు.

**ఎన్నికల వేళ పార్లమెంట్ సెషన్.. కోడ్ ఉల్లంఘనేనా?**

తమిళనాడు, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్న సమయంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఎన్నికల మధ్యలో పార్లమెంట్ సమావేశం నిర్వహించడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. మహిళా సాధికారత కంటే ఓట్ల వేట కోసమే ప్రభుత్వం ఈ 'షో' చేస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

**ప్రతిపక్షాల డిమాండ్: ఏప్రిల్ 29 తర్వాతే చర్చ!**

రాజ్యాంగ సవరణలు రాష్ట్రాల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి కాబట్టి, తొందరపాటు నిర్ణయాలు వద్దని ఖర్గే సూచించారు.బెంగాల్ ఎన్నికలు ముగిసిన తర్వాత, అంటే లిఏప్రిల్ 29లి తర్వాతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అందరి అభిప్రాయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు.నోట్ల రద్దు, జీఎస్టీ వంటి గత నిర్ణయాల విషయంలో ప్రభుత్వం వైఫల్యాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత సవరణలపై నమ్మకం కలగడం లేదని ఖర్గే లేఖలో స్పష్టం చేశారు."మహిళా రిజర్వేషన్ అనే సున్నితమైన అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రభుత్వం కోరుతుండగా.. పారదర్శకత లేని చర్చలు ప్రజాస్వామ్యానికి చేటని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి. ఏప్రిల్ 16 నుంచి జరగబోయే ఈ మూడు రోజుల సమావేశాలు కేవలం సవరణల ఆమోదానికే పరిమితమవుతాయా లేక విపక్షాల నిరసనలతో అట్టుడుకుతాయా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది."

## ప్రకృతి ఒడిలో పవిత్ర శివలింగం

**కశ్మీర్ ఏప్రిల్ 12:** దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ సానువుల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ క్షేత్ర సందర్శనకు ముహూర్తం ఖరారైంది. 2026 సంవత్సరానికి గాను యాత్ర తేదీలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది జూలై 3న ప్రారంభం కానున్న ఈ మహా యాత్ర, ఆగస్టు 28న రక్షాబంధన్ పర్వదినం నాటితో ముగియనుంది.
ముఖ్యమైన తేదీలు మరియు రిజిస్ట్రేషన్ వివరాలు:
తొలి పూజ (ప్రథమ పూజ):జూన్ 29 (జ్యేష్ఠ పౌర్ణమి).
యాత్ర ప్రారంభం:జూలై 3, 2026.
యాత్ర ముగింపు:ఆగస్టు 28, 2026.
రిజిస్ట్రేషన్ ప్రారంభం:ఏప్రిల్ 15, 2026.
ఎక్కడ నమోదు చేసుకోవాలి?: దేశవ్యాప్తంగా ఉన్న 550కి పైగా బ్యాంక్ శాఖల్లో ఆఫ్‌లైన్‌లో లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వయోపరిమితి మరియు నిబంధనలు
భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శ్రీ అమర్‌నాథ్‌జీ శ్రైన్ బోర్డు కొన్ని కఠిన నిబంధనలను విధించింది: 13 ఏళ్ల లోపు పిల్లలకు, 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు యాత్రకు అనుమతి లేదు. ప్రతి యాత్రికుడికి అధికారిక రిజిస్ట్రేషన్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరి.అమర్‌నాథ్ గుహను చేరుకోవడానికి రెండు మార్గాలు అందుబాటులో ఉన్నాయిపహల్గాం మార్గం (సంప్రదాయ మార్గం):ఇది సుమారు 48 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. కొంచెం సమయం పట్టినప్పటికీ, ఎక్కువ మంది భక్తులు దీనినే ఎంచుకుంటారు.
బాల్టాల్ మార్గం: ఇది కేవలం 14 కిలోమీటర్లే ఉంటుంది. తక్కువ దూరమే అయినా, మార్గం చాలా నిటారుగా, కఠినంగా ఉంటుంది.

**యాత్రికులకు భారీ భరోసా – రెట్టింపు బీమా**

ఈ ఏడాది భక్తుల భద్రత కోసం ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని భారీగా పెంచింది.గతంలో ఉన్న లిరూ. 5 లక్షలలి ప్రమాద బీమాను ఈసారి లిరూ. 10 లక్షలకులి పెంచుతూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నిర్ణయం తీసుకున్నారు. యాత్రికులతో పాటు సేవకులు, పూజారులు, తాత్కాలిక సిబ్బందికి కూడా ఇది వర్తిస్తుంది.

**ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవం:** ఈసారి యాత్రలో భాగంగా శ్రీనగర్, జమ్మూ ప్రాంతాల్లో ప్రత్యేక లిలేజర్ మరియు సౌండ్ షోలనులి ఏర్పాటు చేయనున్నారు. మంచు శివలింగం (బాబా బర్ఫానీ) వైభవాన్ని, కశ్మీర్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ ప్రదర్శనలు సాగనున్నాయి. సముద్ర మట్టానికి 3,880 మీటర్ల ఎత్తులో ఉండే ఈ పవిత్ర క్షేత్ర దర్శనం ఒక అద్భుత అనుభవం. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని, ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని సురక్షితంగా యాత్రను పూర్తి చేయాలని అధికారులు కోరుతున్నారు.

## నెల్లూరును పంచుకు తింటున్న 'మంత్రి' టీమ్

నెల్లూరు: ఏప్రిల్ 12: నెల్లూరు కార్పొరేషన్‌లో మంత్రి నారాయణ కనుసన్నల్లో అమరావతి నిర్మాణాలను మించిన భారీ కుంభకోణం జరుగుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని అడ్డుపెట్టుకుని ఏకంగా రూ. 60 కోట్ల ప్రజాధనాన్ని నారాయణ తన అనుచర 'ఎన' టీమ్‌కు దోచిపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు ఇవే..

**మొక్కల మాటున భారీ స్కామ్:**

"నాడు వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్కో మొక్కకు మేము చేసిన ఖర్చు కేవలం రూ. 750. కానీ నేడు నారాయణ హయాంలో ఒక్కో మొక్క నాటేందుకు, దానికి నీళ్లు పోసేందుకు ఏకంగా రూ. 12,128 ఖర్చు చూపిస్తున్నారు. మొక్క నాటేందుకు రూ. 5,446, దానికి నీరు పోసేందుకు మరో రూ. 6,888 కేటాయించడం దారుణం. కేవలం 14 వేల మొక్కల కోసం తన పార్టీకి చెందిన 25 మంది కాంట్రాక్టర్లకు రూ. 8 కోట్లకు పైగా బిల్లులు కట్టబెట్టారు. 12 అడుగుల ఇరుకైన రోడ్లలో కూడా రెండు వైపులా మొక్కలు నాటడమేంటి నీడ ఇవ్వని, ఆక్సిజన్ ఇవ్వని మొక్కలను మండే ఎండల్లో నాటిస్తున్నారంటే.. అవి బతికినా చచ్చినా పర్వాలేదు, బిల్లులు వస్తే చాలు అన్నదే వీరి ప్లాన్."

**పేదలపై ప్రతాపం – పాలకుల విచ్చలవిడితనం:** "మరోవైపు సామాన్యుల పట్ల కూటమి ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తోంది. కేవలం రూ. 350 వాటర్ బిల్లు కట్టలేదని పేదల ఇళ్లకు నీటి కనెక్షన్లు కట్ చేసి డమ్మీలు బిగించడం నారాయణ మార్క్ పాలనా? కోడిగుడ్లు అమ్ముకునే చిన్నారి వ్యాపారులపై పెనాల్టీలు వేస్తూ, సామాన్యులను వేధిస్తూ వసూలు చేసిన సొమ్మును తన అనుచరులకు దోచిపెడుతున్నారు."

**అవినీతికి అడ్డాగా నెల్లూరు:** "నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్, బయో టాయ్‌లెట్లు, పెయింటింగ్స్, చెత్త తరలింపు.. ఇలా ఏ పని చూసినా అవినీతే కనిపిస్తోంది. ఇప్పటికే జాఫర్ సాహెబ్ కెనాల్, వీఆర్ కాలేజీ అక్రమాలను ప్రజల దృష్టికి తెచ్చాం. నారాయణ ఏర్పాటు చేసుకున్న 'ఎన' టీమ్ నెల్లూరు నగరాన్ని ఒక ఆనవాయితీగా దోచుకుంటోంది. ప్రజలు అన్ని గమనిస్తున్నారు, తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది" అని చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

## హస్తం పాలనలో ఆర్ఆర్ ట్యాక్స్

మంచిర్యాల ఏప్రిల్ 13: సింగరేణిలో కొత్తగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో ఒక వింత స్కీమ్ నడుస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి ఫోన్ చేసి టెండర్లు వేయకుండా బెదిరిస్తున్నారని, ఆయన మాట వినకపోతే సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. దమ్ముంటే సృజన్ రెడ్డిపై ఏసీబీ విచారణ జరిపించాలని సవాల్ విసిరారు.

**వారసత్వ ఉద్యోగాల కోసం పోరాటం:**

గత కేసీఆర్ ప్రభుత్వంలో 16 వేల మందికి వారసత్వ ఉద్యోగాలు ఇచ్చామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. వారసత్వ ఉద్యోగాలపై విచారణ జరిపిస్తామని ఉపముఖ్యమంత్రి అనడం కార్మికులను అవమానించడమేనని, మెడికల్ బోర్డు పెట్టకపోతే సింగరేణిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**కాంగ్రెస్ – బీజేపీ బంధం:**

రాష్ట్రంలో 'ఆర్ఆర్' (రాహుల్, రేవంత్) ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోదీ అన్నప్పటికీ, ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా మార్చుకుందని అమిత్ షా అంటున్నారని, మరి ఆ దొంగలను ఎందుకు పట్టుకోవడం లేదని నిలదీశారు. కేంద్ర పథకమైన 'అమృత్'లో సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఎలా వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.

**కాళేశ్వరం వర్సెస్ కూళేశ్వరం:** కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ధాన్యపు రాశులు పెరిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2014 ముందున్న దుర్భిక్ష పరిస్థితులను కేసీఆర్ మార్చి, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1గా నిలిపారని గుర్తుచేశారు. తమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కనీసం మహారాష్ట్రతో ఒప్పందం కూడా లేకుండా సీఎం అబద్ధాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు.

**2028 లక్ష్యం:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష 'లేకి'గా ఉందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో నడవాలంటే, రైతులు మరియు కార్మికుల ముఖాల్లో చిరునవ్వు చూడాలంటే 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పిలుపునిచ్చారు.
మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితర ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు మరో నెలలోగా పూర్తి చేయాలి

**అనంతపురం, :** కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు నెలలోగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువు మరమ్మతుపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె ఆదివారం పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులు కూడా నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనులు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కట్ట నిర్మాణం, రివిటింగ్ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆ పనులు కూడా పూర్తి చేస్తే చెరువుకు నీరు ప్రతి ఏటా అందు తుందన్నారు.రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులు మరో నెలలోగా పూర్తి చేయాలన్నారు,అధికారులను కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు,హంద్రీనీవా ద్వారా చెరువుకు నీరు అందించేలా ప్రణాళికలు,కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు మరమత్తు పనులు నెలలోగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువు మరమ్మతుపనులను అధికారులతో కలిసి పరిశీలించారు. 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు ఈ చెరువు తెగిపోగా.. చెరువు మరమ్మతులకు డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పనులను మార్చి 17న ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ నేపథ్యంలో చెరువు మరమ్మతు పనులను ఆమె ఆదివారం పరిశీలించారు. పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇప్పటికే 30 శాతం పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పనులు కూడా నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనులు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. కట్ట నిర్మాణం, రివిటింగ్ లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తూముల రిపేరీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో వర్షాలు వచ్చినప్పుడు చెరువు తెగిపోయి చాలా నష్టం వాటిల్లిందని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు హంద్రీనీవా కాలువ నుంచి చెరువుకు నీరు అందించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రూ.9.5 లక్షలతో ఈ పనులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు.

# సీఎస్ఈలో ఫాతిమాకు పీహెచ్.డీ.

పటాన్ చెరు, ఏప్రిల్ 12,(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి సయ్యదా ఇమ్రానా ఫాతిమా ఖవాజా జకియుల్లా ఖ్వాద్రి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సురక్షిత చిత్ర స్టెగానోగ్రఫీ కోసం ఒక ఉత్పాదక ప్రతికూల నెట్ వర్క్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వినూత్న డీప్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షిత డేటా ప్రసారాన్ని మెరుగుపరచడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. ప్రస్తుత స్టెగానోగ్రాఫిక్ పద్ధతులలోని కీలక పరిమితులను పరిష్కరిస్తూ, శిక్షణ స్థిరత్వాన్ని పెంచే, ఎంబెడింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే, దాగి ఉన్న సమాచారాన్ని విశ్వసనీయంగా వెలికితీసేలా చూసే పటిష్టమైన జి ఏ ఎన్-ఆధారిత ఫ్రేమ్ వర్కుల శ్రేణిని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుందని వివరించారు. గేమ్ థియరీ, డీప్ కన్వల్యూషనల్ నెట్ వర్కులు, సైకిల్ కన్సిస్టెన్సీ లెర్నింగ్, ఆప్టిమైజేషన్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పరిశోధన ఇమేజ్ స్టెగానోగ్రఫీ సిస్టమ్ ల భద్రతను, గుర్తించలేనితనాన్ని, ప్రతికూల దాడులు, డేటా నష్టానికి వ్యతిరేకంగా వాటి స్థితిస్థాపకతను గణనీయంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన దృశ్య నాణ్యత,



గుర్తింపును నిరోధించే పటిష్టత, సురక్షితమైన డేటా పునరుద్ధరణ వంటివి ఈ పరిశోధన ఫలితాలలో కనబడుతున్నాయన్నారు. ఇవి మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు దోహదపడతాయని తెలిపారు. డాక్టర్ సయ్యదా ఇమ్రానా ఫాతిమా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# ఆలయాలు ఆధ్యాత్మికత కేంద్రాలు

### నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్, ఏప్రిల్ 12,(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి ఆలయాలు మనసుకు శాంతి, ఆత్మకు ఆహ్లాదం, జీవనానికి దారి చూపే ప్రదేశాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నవ్య రోడ్డులో శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుల సమక్షంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరు గోపాల్, బాలరాజు, రాములు, కొల్లూరు యాదగిరి, దాసు, తుమ్మల ప్రతాప్ రెడ్డి, రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# మానవ సేవయే మాధవ సేవ

### ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

### శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు, ఏప్రిల్ 12 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి మానవసేవయే మాధవసేవ అని, వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పటాన్చెరు బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మార్కెట్ రోడ్డులో మురళి కిరాణా యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, రాజు, రామ్మోహన్ మల్లేష్, అజ్మత్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.







# పటాన్‌చెరు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం

పటాన్‌చెరు, ఏప్రిల్ 12 తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో పర్యటించారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యేపూరి శివానందం, వైస్ చైర్మన్‌గా రాజశేఖర్ మరియు ఇతర డైరెక్టర్లు తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో మంత్రి నూతన పాలకమండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి, వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులు నిబద్ధతతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులు తమ పంటలకు మద్దతు ధర పొందేలా కమిటీ కృషి చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ు+××జ) చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధిలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు పోషించే పాత్రను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కూడా పాల్గొని నూతన పాలకమండలికి తన మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేయడంలో కార్యకర్తలు మరియు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని వారు కోరారు.

# కంపెనీ యజమాన్యం ముడి సరుకులు తరలిస్తుండగా అడ్డుకున్న విద్యుత్ అధికారులు




చేగుంట ఏప్రిల్ 12 మెదక్ టుడే న్యూస్చేగుంట మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో గల కారబొన్ రిసోర్సస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు రాష్ట్ర విద్యుత్ సంస్థకు 20 కోట్ల రూపాయలు బాకీ ఉండగా , కౌశిక్ గోష్ కంపెనీ లాస్ నడవడం వల్ల హైకోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేశారు, హైకోర్టు 31 మార్చ్ 26 నాడు బ్యాంక్ గ్యారంటీతో ఏడు కోట్ల రూపాయలు




తో సెటిల్మెంట్ చేసుకోవడానికి తీర్పు ఇచ్చింది, కానీ రామయంపేట్ ఏ డి ఆదయ్య మాట్లాడుతూ మాకు అధికారికంగా ఎలాంటి అనుమతులు రాలేదు అని అన్నారు మీరు ఇలా కంపెనీలో ఉన్న ముడి సరుకులను తరలిస్తుండగా అడ్డుకోవడం జరిగిందని తెలిపారు, కంపెనీ యజమాని కౌశిక్ గోషే మాట్లాడుతూ మాకు హైకోర్టు అనుమతులు ఇవ్వడంతోనే ముడి సరుకులు తరలిస్తున్నామని గత రెండు రోజుల నుండి మెటీరియల్ ఇక్కడనే ఉండిపోయింది లారీలు క్రేన్లు అన్ని ఇక్కడనే ఉన్నాయి దీన్ని అడ్డుకోవడం చట్టరీత్య వ్యతిరేకమని అన్నారు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఎలాంటి గొడవలు జరగకుండా చూశారు.

# అనంతసాగర్ ఏ పి ఎల్ లీగ్ మ్యాచ్ లో మొదటి బహుమతి

### అందుకున్న బోయిని వారియర్స్



చేగుంట ఏప్రిల్ 12 మెదక్ టుడే న్యూస్చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో ఏ పి ఎల్ ప్రీమియం లీగును ప్రారంభించిన సర్పంచ్ ఉప సర్పంచ్ ఈ టోర్నమెంట్ లో అనంతసాగర్ కు చెందిన నాలుగు టీములో బోయిని వారియర్స్ యాదవ్ వారియర్స్ జిటి రాయల్స్ రాయల్ ఇన్న చాలెంజర్స్ సాగిన ఈ టీమ్ లు పోటీలలో ఉత్కంఠగా హోరా హోరిగా



సాగిన ఈ మ్యాచ్ ఫైనల్ లో రెండు జట్లు తలపడగా విన్నర్స్ మొదటి స్థానంలో బోయిని వారియర్స్ రన్నర్స్ రెండో స్థానంలో యాదవ్ వారియర్స్ స్థానాన్ని దక్కించుకున్నాయి వీరికి మొదటి బహుమతి సర్పంచ్ చేతులమీరుగా రెండవ బహుమతి ఉప సర్పంచ్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ స్వామి సర్పంచ్ మాట్లాడుతూ యువత క్రీడాల్లో ఎంతో ప్రతిభను చాటరాని చెప్పారు వార్డు మెంబర్లు రమేష్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



**పాపన్నపేట,ఏప్రిల్,12,మెదక్ టుడే న్యూస్:**పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరంలో 141 మంది పరీక్ష వ్రాయగా 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మెఘావత్ సుజాత బైపీసీ 888,షాకెర ఎంపీసీ 867,కుర్మ వైష్ణవి బైపీసీ 843,జ్యోతి సీఈసీ 811 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 202 మంది పరీక్ష వ్రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ రమేశ్ 391,బైపీసీ షాబొద్దీన్ 345,సీఈసీ రఘువీర్ 320 మార్కులు సాధించారు.

## ప్రముఖ గాయని ఆశా భోస్లే కన్నుమూత..



**ముంబై, ఏప్రిల్ 12**: భారత సంగీత పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ గాయని ఆశా భోస్లే (92) కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం (ఏప్రిల్ 12) మధ్యాహ్నం ఆమె తుది శ్వాస విడిచారు. ఆశా భోస్లే మరణాన్ని ఆమె కుమారుడు ఆనంద్ భోస్లే ధృవీకరించాడు. మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ ఆమె మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. ఆశా భోస్లే మరణానికి పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ రూరల్, ఏప్రిల్ 12** : మండలంలోని నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.

## నయా ట్రెండ్ ఫాలో అవుతున్న యాచకుడు

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12:** అతను ఓ యాచకుడు డబ్బుల కోసం వీధి వీధి తిరుగుతూ బిక్షాటన చేస్తుంటాడు కానీ ట్రెండ్ ఫాలో అవుతున్న నయా ట్రెండ్ బిక్షగాడు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకుంటున్న బిక్షగాడు. బిచ్చగాడు బిచ్చగాడు అని పదేపదే అంటున్నా అని అనుకోకండి. తను అడుక్కోవడానికి కూడా క్యూఆర్ కోడ్ ని వాడుతూ తన బాధను వెల్లపుచ్చుకుంటున్నాడు. సిరిసిల్ల పట్టణంలో ఓ వినూత్న సంఘటన చోటుచేసుకుంది. విరాళాల్లోకి వెళ్తే సిరిసిల్ల పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ సమీపంలో ఓ బిచ్చగాడు కూటికి కోసం తన కడుపు కోసం అడుక్కోవడానికి చిల్లరను వెతుక్కుంటూ క్యూఆర్ కోడ్ ను చేతిలో పట్టుకొని మరీ రోడ్ల వెంబడి తిరుగుతున్నాడు. అమ్మ అయ్య డబ్బులు ఇవ్వండి లేదంటే నా క్యూఆర్ కొడ్ కు స్కాన్ చేసి డబ్బులు పంపండి అని మరీ అడుక్కుంటున్నాడు. ఇటువంటి ఓ వినూత్నమైనటువంటి ఒక సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణంలోని నడిబొట్టిన చోటు చేసుకోవడంతో పలువురు దీనిపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సిగాచి ప్రమాదానికి భాద్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

### కార్మిక శాఖా మంత్రి గడ్డం వివేక్ ను కోరిన..

### నవభారత్ నిర్మాన్ యువసేన

### వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

**పటాన్ చెరు, ఏప్రిల్ 12, (మెదక్ టుడే)** న్యూస్ ప్రతినిధి సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ యాజమాన్యం మరియు సంబంధిత అధికారుల ఘోర నిర్లక్ష్యం వల్ల అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పటాన్చెరు పట్టణంలోరాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలిసి, 2018 నుండి 2024 వరకు జరిగిన తనిఖీ నివేదికల ఆధారంగా సమగ్ర వివరాలతో కూడిన ఫిర్యాదును సమర్పించారు.ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ, సిగాచి ఇండస్ట్రీస్ గత ఏడేళ్లుగా ఫ్యాక్టరీ చట్టాలను నిర్లక్ష్యంగా ఉల్లంఘిస్తూ వస్తోందని పలు ఆధారాలతో వివరించారు. ముఖ్యంగా 2018-19లో అనుమతించిన 100 మంది కార్మికుల పరిమితిని మించి నియామకాలు జరిపినట్టు, 2022లో 818 హెచ్ పి లైసెన్స్ పరిమితి ఉండగా 1777 హెచ్ పి సామర్థ్యం గల యంత్రాలను అనుమతి లేకుండా ఏర్పాటు చేసి ప్రమాదాలకు కారణమయ్యారని వెల్లడించారు.అలాగే 2019, 2021 మరియు 2023 సంవత్సరాల తనిఖీలలో యంత్రాలకు భద్రతా గార్డులు లేవని స్పష్టంగా గుర్తించినప్పటికీ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రమాదకర రసాయనాలు ఉపయోగించే ఫ్యాక్టరీలో హాజర్డ్ అనాలిసిస్ నివేదికలు లేకపోవడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. ప్రతి ఏడాది తనిఖీల్లో లోపాలు బయటపడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల మరణాలకు బాధ్యులైన సిగాచి ఇండస్ట్రీస్ యాజమాన్యంతో పాటు విధి నిర్వహణలో విఫలమైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలనిఅమాయక కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని మెట్టు శ్రీధర్ గట్టిగా డిమాండ్ చేశారు.



## నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

**అమీన్‌పూర్, ఏప్రిల్ 12(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలో బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నందారం నరసింహా గౌడ్ ని శాలువాతో కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ కో-ఆపరేటివ్ సొసైటి ప్రెసిడెంట్ ఎం మల్లేష్ , శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.





## సాయిబాబా కాలనీలో శివాలయం ప్రాంగణంలో పర్ణశాల నిర్మాణానికి భూమి పూజ

**(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,ఏప్రిల్,12,మెదక్ టుడే న్యూస్:** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు సాయిబాబా కాలనీలో ఉన్న శివాలయం ప్రాంగణంలో పర్ణశాల మరియు రెండు గదుల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శివాలయ పూజారి రమామహేశ్వర్ అయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏఎస్సీజీ), ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కాలనీ కోశాధికారి షాప్ శ్రీశైలం, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, గౌరవ అధ్యక్షుడు ఏ. ఆంజనేయులు గౌడ్, మాజీ అధ్యక్షులు బెన్నూరి చంద్రయ్య, అమర్నాథ్ రెడ్డి, బోర్వెల్ శ్రీరాములు గౌడ్, మాంకాల వెంకటయ్య (బ్యాంక్), టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, మాజీ ప్రధాన కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ ఎస్.పి. శివ, విశ్రాంత ఉపాధ్యాయుడు మందారం నరసింహులు, శివరాజు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బాలస్వామి, కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజాసింగ్ (టిప్పర్ రాజు), రామిరెడ్డి, పవన్ కుమార్ (బోల్ట్) తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు మంగ శంకర్ మాట్లాడుతూ, దాతల సహకారం మరియు కాలనీ వాసుల సమిష్టి కృషితో పర్ణశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం కాలనీ పెద్దలు, ప్రముఖుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది.





printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..